నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 8 అక్టోబరు 2024 పేజీలు 8

## కామాక్షి దేవిగా పార్వతీ అమ్మవారు



చీమకుర్తి శ్రీ హరిహరక్షేత్రంలో శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అయిదో రోజు సోమవారం పార్వతీదేవి అమ్మవారు శ్రీ కంచి కామాక్షిదేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మిపద్మావతి ఆధ్వర్యంలో అభిషేక పూజలు నిర్వహించారు.

# రెండు నెలల్లో సౌర కాంతులు

- పారిశుద్ధ్యం మెరుగుదలతో పట్టణాభివృద్ధి
- రక్షిత మంచినీటి పథకాలను వేగంగా పూర్తి చేయాలి
- ఇసుక విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు
- రాత్రి వేళ గస్తీ పెంచాలని పోలీసులకు సూచన
- విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: రానున్న రెండు నెలల్లో పురపాలక కార్యాలయానికి సౌరకాంతులు సమకూర్చనున్నట్లు రాష్ట్ర విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. సోమవారం ఉదయం అద్దంకి పురపాలక కార్యాలయం వద్ద వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అద్దంకి పురపాలికలో నెలవారీ విద్యుత్తు బిల్లుల గురించి ఆయన ప్రస్తావించగా రూ.13 లక్షల వరకు చెల్లిస్తున్నట్లు కమిషనర్ డి.రవీంద్ర వివరించారు. విద్యుత్తు సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలకు సౌరఫలకాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా అద్దంకి పురపాలక సంఘానికి కూడా ఆధునీకరిస్తామన్నారు. వీలైనంత త్వరగా అంచనాలు తయారు చేసినట్లయితే ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తామన్నారు. మొత్తం 20 వార్డులలో పారిశుద్ధ్యం మెరుగుకు సత్వర చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు. వీధుల్లో పారిశుద్ధ్యం మెరగుపడితేనే పట్టణాభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో నిబంధనలకు అనుగుణంగా ఇసుక తరలింపు జరగాలన్నారు. రీచులు లేని చోట, మంచినీటి బావులు, వంతెనలకు సమీపంలో ఇసుక తవ్వకాలు జరపరాదన్నారు. ఈ విషయంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఎవరినీ ఉపేక్షించరాదన్నారు. అద్దంకి పట్టణంలో రవాణా పెరిగినందున మినీ బైపాస్-నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నెస్పీ కాలువ కట్టపై ఉన్న తాత్కాలిక నిర్వాసితులకు పరిష్కారం చూపాలన్నారు. భారీ రక్షిత మంచినీటి పథకం పనులు వేగంగా పూర్తి కావాలని, తద్వారా ప్రజలకు సురక్షిత నీరు అందించవచ్చున్నారు. దొంగతనాలు పెరిగిన నేపద్యంలో రాత్రివేళ గస్తీని ముమ్మరం చేయాలని సీఐ పి.కృష్ణయ్యకు సూచించారు. విద్యుత్తు నియంత్రికలు అపహరణకు గురవుతున్నాయని, కేవలం రూ.2 వేల కోసం రూ.1.40 లక్షల విలువైన వాటిని ధ్వంసం చేస్తున్న వారిని ఉపేక్షించరాదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.శ్రీచరణ్, ఎంపీడీవో బి.సింగయ్య, విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, వివిధశాఖల అధికారులు, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.





## ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ పాలన: మంత్రి స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వృద్ధులు, వికలాంగులు, సచివాలయం వాలంటరీ వ్యవస్థల శాఖా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ప్రజా సమస్యలు పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజలు నుండి 91 అర్జీలను స్వీకరించారు. వీటిలో రెవెన్యూ సంబంధిత అంశాలు, పెన్షన్ మంజూరు అంశాలపై ఎక్కువ అర్జీలు రావడం జరిగిందని, ఇళ్ల స్థలాలు మంజూరు, రీసర్వే, అసైన్‌మెంట్ భూములను అక్రమించుకొని అక్రమ లేఅవుట్స్ వేశారని తదితర అంశాలపై అర్జీలు రావడం జరిగిందన్నారు. త్వరలో కొత్తగా ఇల్లు నిర్మించుకొనే వారికి 4 లక్షలు ఇస్తామని అన్నారు. ప్రధానంగా ప్రమాదాలకు నిలయంగా మారిన కనుమల్ల రోడ్డు క్రాసింగ్ వద్ద సిగ్నల్ సిస్టం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అర్జీని సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల కాలంలో కొండపి నియోజకవర్గానికి రోడ్లు, సైడ్ కాలువలు నిర్మాణాలకు 17 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రకాశం జిల్లాలో అభివృద్ధి పనులకు 140 కోట్లు

మిగతా 3లో

## సేంద్రియ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

రసాయనాలు లేకుండా సాగు చేసిన కూరగాయలతోనే ఆరోగ్యం

కూరగాయల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: రసాయనాలు లేకుండా సాగు చేసిన కూరగాయల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈ విధంగా పండించిన కూరగాయల విక్రయ కేంద్రాన్ని సోమవారం కలెక్టరేట్‌లో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఈ దిశగా

మిగతా 3లో



8 లో...

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

నగరంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



## పొరపాట్లు లేకుండా ఈ-పంట నమోదు జరగాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఖరీఫ్ 2024 సీజన్ 1870 ఎకరాలకు 53 రకాల పంటలను ఈ-పంట నమోదు చేయడం జరిగిందని, 2879 మంది రైతుల క్షేత్రాలను నమోదు చేశామని, వాటి వివరాలను పరిశీలించి పొరపాట్లు జరగకుండా జాబితా సిద్ధం చేయుటకు సూపర్ చెక్ చేయడం జరిగిందని మండల తహసీల్దార్ కె.నాగలక్ష్మి, వ్యవసాయాధికారి బి.ప్రసాద రావు తెలిపారు. తాళ్లూరు, విఠలాపురం క్షేత్ర పర్యటనలో భాగంగా పంటలను తనిఖీ నిర్వహించి, సర్వే నెంబర్, విస్తీర్ణం, రైతుల వివరాలు, పంట రకాలు, నీటి సదుపాయం తదితర రికార్డులను పరిశీలించారు. పంటల నమోదు వివరాలను, రైతుల వివరాలు రికార్డులను క్షేత్ర స్థాయిలో వాటిని పరిశీలించి జాబితా సిద్ధం చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.నాగలక్ష్మి, విఎఎలు నాగరాజు, వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీషిర్డి సాయిబాబా వృద్ధాశ్రమంలో అన్నదానం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి-పొదిలి రోడ్డు బాలాజి వెంచర్ వాస్తవ్యులు చింతలపూడి స్వప్న మల్లికా జన్మదినం సందర్భంగా దర్శి శ్రీషిర్డి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేసి ఆశ్రమానికి ఆర్థిక సహాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ చింతలపూడి శ్రీనివాసరెడ్డి ఆయన సతీమణి సుబ్బలక్ష్మి, మహేశ్వర్ రెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణం తనిఖీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని దీపావళి కాకర్స్ షాపులను నిర్వహిస్తున్న బొంతల శ్రావణ్ కుమార్, వేముల కేశవరావు గూడెం షాపులలో తనిఖీ నిర్వహించి, ప్రమాదం జరగకుండా షాపు యజమానులు తీసుకోవలసినటు వంటి జాగ్రత్తల గురించి డిఎస్పీ నాగరాజు, సిఐ సుబ్బారావు తగు సూచనలు, సలహాలు అందచేశారు. అనంతరం డిఎస్పీ నాగరాజు, మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పరిష్కారం గురించి వివరించారు. స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

## సబ్ రిజిస్ట్రార్‌గా కృష్ణమోహన్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు నూతన సబ్ రిజిస్ట్రార్‌గా ఎస్.కృష్ణమోహన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బదిలీలో భాగంగా అమ్మనబ్రోలు నుండి గిద్దలూరు సబ్ రిజిస్ట్రార్‌గా రావడం జరిగిందన్నారు. అనంతరం ఆయనకి సహ ఉద్యోగులు శుభాభినందనలు తెలిపారు.

# అన్నా క్యాంటీన్‌కు రూ.25వేలు విరాళం





గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని ఫాతిమా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి రూ.25 వేలు చెక్కును అందచేశారు. ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ వారు పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు నంద్యాల ఖాసింబి, నంద్యాల నిర్వాహకులు ఖాసిం వలి, ఖాదర్ వలి, ఖాదర్ బాషా, హసన్, దూదేకుల హుస్సేన్, దూదేకుల బుజ్జి, దూదేకుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

**అన్న క్యాంటీన్‌కు ఉపాధ్యాయ బృందం రూ.8వేలు విరాళం**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో అన్న క్యాంటీన్ నిర్వహణకు తమ వంతు సహకారంగా రూ.8వేలు చెక్కును గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి బయనపల్లె గ్రామ ఎంపియుపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు వివి శేషయ్య, ఉపాధ్యాయ బృందం అందచేశారు.

# అదుపు తప్పి కారు బోల్తా - ముగ్గురికి గాయాలు



కనిగిరి, మేజర్‌న్యూస్: మారుతి ఆల్టో కారు అదుపు తప్పి బోల్తా పడడంతో ముగ్గురికి గాయాలైన సంఘటన సోమవారం జరిగింది. పొదిలికి చెందిన చెక్కా అశోక్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఏపి 27బిఎ4643 నెంబర్ గల మారుతి సుజుకి ఆల్టో కార్లో ప్రొద్దుటూరు బయలుదేరారు. మార్గమధ్యంలోని చిన్న అలవలపాడు గ్రామానికి సమీపంలో కారులో వెనుక సీటులో ఉన్న కుమారుడు నిద్రమత్తులో సీటులో నుండి కింద పడిపోతుండగా ముందు సీటులో ఉన్న అశోక్ కుమార్ భార్య కింద పడిపోతున్న తన కుమారుడిని పట్టుకునే క్రమంలో తన భార్యను అశోక్ కుమార్ పట్టుకునే క్రమంలో ప్రమాదవశాత్తు బండిని అదుపు చేయలేక రోడ్డు పక్కన గల కిలోమీటర్ రాయిని తగిలి కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అశోక్ కుమార్‌కు, కుమారుడికి, భార్యకు గాయాలై రోడ్డు మార్జిన్‌లో పడిపోయి ఉండగా సమాచారం అందుకున్న కనిగిరి సిఐ షేక్ ఖాజావలి, ఎస్సై టి.శ్రీరాం, తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం క్షతగాత్రులను వెంటనే వైద్యశాలకు తరలించారు. కారు ప్రమాదం విషయం తెలుసుకొని సకాలంలో సంఘటనా స్థలానికి వెళ్లి గాయపడిన వారిని వైద్యశాలకు తరలించి వైద్య సహాయం చేసిన సిఐ, ఎస్సై, పోలీసు సిబ్బందిని స్థానికులు అభినందించారు.

# ఘనంగా మేరీ మాత జపమాల వేడుకలు





మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక రైల్వే స్టేషన్ రహదారిలో గల ఆర్సీయం చర్చి నందు మేరీ మాత జన్మదినోత్సవ వేడుకలు చర్చి రెవ.ఫాదర్ ఆరం జాన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా నెల్లూరు మేత్రాసనం వికార్ జనరల్ రెవ.ఫాదర్ మనీ హాజరై సందేశం ఇస్తూ యేసుక్రీస్తు తల్లి మేరీ మాత జన్మదినోత్సవం కాథలిక్ క్రైస్తవులు ఒక ప్రత్యేకమైన పండుగగా జరుపుకుంటారన్నారు. మేరీ మాత ప్రజలకు కనిపించిన ప్రతిసారి తన చేతితో 53 పూజల జపమాలతో కనిపిస్తుందన్నారు. అందువలనే మేరీ మాత జన్మదిన వేడుకలను జపమాల మాత పండుగగా కూడా కాథలిక్ క్రైస్తవులు జరుపుకుంటారన్నారు. మేరీ మాత అక్టోబర్ నెలలో జన్మించినందు వలన ఈ నెల మొత్తం కూడా కాథలిక్‌లు జపమాలను జపిస్తూ మేరీ మాతను కొనియాడుతారన్నారు. కాథలిక్‌లు ప్రతిరోజూ జపమాలను జపించడం వలన విజ్ఞత, వినమ్రత, రక్షణ కలిగి మన పాపాలు తొలిగిపోతాయని కుటుంబంలో ఎలాంటి శోధనలు లేకుండా సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ప్రత్యేక పూజలు అనంతరం మేరీ మాత రథోత్సవ కార్యక్రమాన్ని రైల్వే స్టేషన్ రహదారిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్యా స్త్రీలు పీటర్ ఫిలో, అఖిల, శిరీషా, ఉపదేశి జేమ్స్, హార్మోనిస్ట్ రవి పాటలు ఆలపించారు. సంఘ పెద్దలు, కాథలిక్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మేరీ మాత కృపకు పాత్రులయ్యారు.

# పాలస్తీనాపై ఇశ్రాయేల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలి




దొనకొండ, మేజర్‌న్యూస్: పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుష యుద్ధాన్ని ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పిసి కేశవరావు కోరారు. యుద్ధం ఆపాలి, ప్రపంచ శాంతిని కాపాడాలని కోరుతూ కనిగిరి పట్టణంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సుగునావతమ్మ హస్పటల్ సెంటర్‌లో సంఘీభావ కార్యక్రమం చేపట్టారు. తమ దేశంపై హమాస్ సంస్థ ఉగ్రవాద చర్యలకు పాల్పడిందని, దాని నిర్మూల్యం చేసే లక్ష్యంతో యుద్ధాన్ని ప్రారంభిస్తున్నానని చెప్పిన ఇశ్రాయేల్ గత ఏడాది కాలంగా వేలాది మంది ప్రాణాలు తీస్తూ ప్రపంచ యుద్ధానికి ఉసిగొల్పుతోందన్నారు. నేడు ఇశ్రాయేల్ పాలస్తీనాపై చేస్తున్న యుద్ధం క్రమంగా విస్తరించి చుట్టుపక్కల దేశాలకు చుట్టుకున్నదన్నారు. ఈ యుద్ధాన్ని భారత ప్రభుత్వం ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు ఎస్‌కె బషీరా, నరేంద్ర, కాశయ్య, శాంతకు మారి, లక్ష్మి ప్రసన్న, రవణమ్మ, ఏడుకొండలు, సిపిఐ నాయకులు జి.బాలిరెడ్డి, జిపి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డిని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ కమీషనర్ డానియేలు, జోసఫ్‌లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్డీఓను శాలువాతో సత్కరించి దేవుని మెమోంటోను అందచేశారు. మున్సిపాలిటీ పరిధిలోని రెవిన్యూ సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని కోరారు.

## ప్రత్యేంగిరా దేవి అలంకారంలో అమ్మవారు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ల హరిహర క్షేత్రంలో దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. 5వ రోజు అమ్మవారు ప్రత్యేంగిర దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. చండి పారాయణం, చండి హోమం నిర్వహించారు. అమ్మవారికి దేవాలయం అర్చక స్వాములు కుందురు జనార్ధన్ శర్మ వివిధ రకాల పూలతో పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## సర్వేయర్‌గా ఆంజనేయులు బాధ్యతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల సర్వేయర్‌గా ఆంజనేయులు సోమవారం గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో కొమరోలులో ఆంజనేయులు సర్వేయర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బదిలీపై ఆంజనేయులు గిద్దలూరుకు వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పంచాయతీ కార్యదర్శిగా బ్రహ్మయ్య బాధ్యతలు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు గ్రామ పంచాయతీకి కార్యదర్శిగా డి.బ్రహ్మయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కంభంలో పనిచేస్తూ బదిలీపై కొమరోలు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో గ్రామ పంచాయతీకి సంబంధించి సమస్యలు నెలకొని ఉండడం, పంచాయతీ కార్మికుల సమస్యతో నిరాహార దీక్షలు, ధర్నాలు జరిగి ఉన్నట్లు తెలిసిందన్నారు. అయితే ఇక ముందు అటువంటి సమస్యలు పునరావృతం కాకుండా ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని, సిబ్బందిని చక్కబెట్టుకొని సమస్యలు లేకుండా చూసే ప్రయత్నం చేస్తానని తెలియచేశారు. అలగే గ్రామ పంచాయతీకి సంబంధించిన, మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు, సిబ్బంది సహకరించి అందరం కలసి పంచాయతీ అభివృద్ధికి కృషి చేద్దామని తెలియచేశారు.

# కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మంత్రి గొట్టిపాటి ప్రత్యేక పూజలు



అద్దంకి మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దేవస్థానం కమిటీ ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు మేళతాళాలతో వేద పండితుల మంత్రోచ్ఛరణలతో పాలకమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వచ్చిన మంత్రి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హిమవర్ధిని దేవిగా దర్శనమిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు,చెడును నాశనం చేసి గ్రహ పీడలు తొలగించే ఆ హిమవర్ధినిదేవి అనుగ్రహం,ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,రాష్ట్రంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఊటుకూరు రామకోటేశ్వరరావు, కార్య నిర్వాహక అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి అర్వపల్లి హనుమంతరావు కోశాధికారి నేరెళ్ల శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ పోకూరి శ్రీనివాసరావు, సభ్యులు, స్థానిక తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీల పట్ల నిర్లక్ష్యం వీడాలి:కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్థానికంగా పరిష్కారమయ్యే సమస్యలను మాత్రం స్థానికంగానే పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' అర్జీలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుండి ఆమె అర్జీలు స్వీకరించారు. ఇందులో మొత్తం 241 అర్జీలు వచ్చాయి. వీటి పరిష్కారానికి అత్యధిక ప్రాధ్యాన్యం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీదారులతో మాట్లాడుతున్న ఫొటోలతో పాటు పరిష్కరించిన ఎండార్స్‌మెంట్‌ను కూడా సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు ఝాన్సీ లక్ష్మీ, వరకుమార్, వెంకట సునీల్, అన్నీ శాఖాధికారులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ గోపాలకృష్ణ మండల అధికారులకు ఆదేశం






ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించడంతో పాటు తగిన విధంగా ఎండార్స్‌మెంట్ ఇవ్వడం కూడా ముఖ్యమని జేసి ఆర్. గోపాలకృష్ణ స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం భవనం నుండి మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరించి ఎండార్స్‌మెంట్ ఇన్స్‌పెక్టర్లు, డిప్యూటీ తహశీల్దార్లతో తాను జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని చెప్పారు. అదనపు సిసిఎల్‌ఏను కూడా ఈ సమావేశంలో భాగస్వామిని చేయడం ద్వారా ల్యాండ్, ఇతర సేవలు అందించడంపై క్షేత్రస్థాయి సిబ్బందికి విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఆర్.శ్రీలత, కోర్టు కేసుల నోడల్ ఆఫీసర్ లోకేశ్వరరావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ పాలన: మంత్రి స్వామి



**మొదటి పేజీ తరువాయి** మంజూరు కావడం జరిగిందన్నారు. 14 నుంచి వారం రోజుల పాటు పల్లె పండగ కింద మంజూరైన పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలో పర్యటించి వ్యాపారస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని ట్రంక్‌రోడ్లను, రైల్వే రోడ్డు పరిశీలించి, మరమ్మతులు చేయించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఒంగోలు ఆర్డీఓ లక్ష్మిప్రసన్న, తహసీల్దార్ రవికుమార్, ఎంపిడిఓ జయమణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణా దేవి అలంకరణలో అనఘాలక్ష్మి అమ్మవారు



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోనే గాంధీ బొమ్మ సెంటర్ నందుగల ధన్వంతరి దత్త పాదుకా క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు సోమవారం అనఘాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ ధన్వంతరీ దత్తాత్రేయ స్వామి వారికి శ్రీ ఉమాసహిత సచ్చిదానందేశ్వర స్వామి వారికి క్షీరాభిషేకం, ప్రాతఃకాల షోడశోపచార పూజ, మాధ్యాహ్నిక షోడశోపచార పూజ, మహానివేదన నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం శ్రీ చక్రసహిత శ్రీ అనఘాలక్ష్మి అమ్మవారికి, ప్రదోషకాలార్చన, షోడశోపచార పూజ, శ్రీలలితా సహస్రనా మం, త్రిశతి, దేవి ఖడ్గమాల పారాయణ సాామూహిక కుంకుమార్చన,రాత్రి 9 గంటలకు నివేదన, నీరాజన మంత్రపుష్పం, శ్రీ దత్త కాగడ హారతి, ఊంజల సేవ, తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. ఉత్సవాలలో ఐదవ రోజు అనఘాలక్ష్మి అమ్మవారిని శ్రీ అన్నపూర్ణా దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహకులు నాగసూరి హనుమత్ ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఘనంగా కియాన్స్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ఆశీర్వదించిన నాయకులు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వెలిగండ్లలో సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి, రాజేశ్వరి దంపతుల కుమారుడు పాత కోట కియాన్స్ రెడ్డి మొదటి జన్మదిన వేడుకలు స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి హర్ష ధ్వనాల మధ్య జరిపారు. దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైకాపా కన్వీనర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అన్న వెంకట రాంబాబు,కనిగిరి ఇన్చార్జి దదాల నారాయణ యాదవ్ పలువురు నాయకులు హాజరయ్యారు. కియాన్స్ రెడ్డి , కుటుంబ సభ్యులు కేక్ తినిపించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, జడ్పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, పలువురు ఎంపీటీసీలు,సర్పంచులు మాజీ వైస్ ఎంపీపీ సాని కొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మంగాపురం సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, గనివానిపాడు సర్పంచ్ పాలురి వెంకటేశ్వర్లు, పర్వల్లి నబీ తదితరులు హాజరయ్యారు.



# సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వ సమావేశంలో చుండూరి రంగారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దక్షిణాది రాష్ట్రాల్లో రైతు, కూలీ ఉద్యమాలను ఎలా బలోపేతం చేయాలని అంశంపై చర్చిండానికి బెంగుళూరులో గాంధీ భవన్లో 7,8వ తేదీల్లో సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ వడ్డె శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఇచ్చిన పిలుపులు అన్నింటిని రాష్ట్రంలో రైతులకు భాగస్వాములు చేసి అమలు చేశామని వివరించారు. సంయుక్ కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల ఉద్యమం కావడానికి కొన్ని సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంత రైతులని ప్రధానంగా ఉద్యమంలో భాగస్వాములు చేయాలి దాని కోసం నాయకత్వం గ్రామాల్లో కేంద్రీకరించాలని సూచించారు. ఈ సమావేశాలు అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి ముఖ్యంగా వెంకటేశ్వర్లు అధ్యక్షులు వి. మాధవరావు, ఏకేస్ జాతీయ నాయకులు రావుల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంది రవిశంకర్‌ను కలిసిన విద్యుత్ ఉద్యోగులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన నాయకులు కంది రవి శంకర్‌ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కలిశారు. నగరంలోని రవి ప్రియ మాల్‌లో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీలోకి చేరిన నేపథ్యంలో తమ సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు యూనియన్ నేతలు రవిశంకర్‌కు తెలియజేశారు.

# సేంద్రీయ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి



**మొదటి పేజీ తరువాయి** ముందుకు వచ్చిన రైతులకు మద్దతుగా ఉండాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని తెలిపారు. తద్వారా రైతులకు ఆదాయంతో పాటు వినియోగదారుల ఆరోగ్యం కూడా పదిలంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా స్వయంగా కలెక్టర్ డబ్బులు ఇచ్చి రైతుల వద్ద కూరగాయలు కొనుగోలు చేశారు. మరిన్ని ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏపిసిఎన్‌ఎఫ్ డిపిఎం సుభాషిణికి చెప్పారు. ముఖ్యంగా ప్రతీ సోమవారం గ్రీవెన్స్ రోజున కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు కొనుగోలు చేసేలా విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సేంద్రీయ ఉత్పత్తుల వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. జేసీ ఆర్. గోపాలకృష్ణ కూడా ఈ విక్రయశాలలో కూరగాయలు కొనుగోలు చేశారు.

# గవర్నర్‌ను కలసిన ఎమ్మెల్యే, జిల్లా అధికారులు







బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బాపట్ల జిల్లాకు సోమవారం చేరుకున్నారు. బాపట్ల మండలం పాండురంగా పురంలోని గోల్డెన్ రిసార్ట్స్ లో ఆయన బస చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా ఇన్చార్జి ఎస్పీ దామోదర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు.





## అణగారిన వర్గాలు, పీడిత ప్రజల ఆశాజ్యోతి

# ఎస్ ఆర్ శంకరన్: కలెక్టర్ మురళి

బాపట్ల, మేజర్‌న్యూస్: పేదల పక్షపాతిగా పనిచేసిన ఎస్ ఆర్ శంకరన్ ప్రజలలో చెరగని ముద్ర వేసుకు న్నా రని అణగారిన వర్గాలు, పీడిత ప్రజల ఆశాజ్యోతి గా పేరు పొందిన అధికారి అని అన్నారు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి.ఎస్ ఆర్ శంకరన్ 14వ వర్ధంతి కార్యక్ర మం సోమవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగింది. కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎస్ ఆర్ శంకరన్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. నిజాయితీగా పనిచేసి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకున్న గొప్ప వ్యక్తి ఎస్ ఆర్ శంకరన్ అని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఐటీడీఏ, సోషల్ వెల్ఫేర్ రెసిడె న్షియల్ పాఠశాలల రూపకల్పన చేసిన మేధావిగా ఆయ నను అభివర్ణించారు. త్యాగ నిరతితో పని చేసిన శంకరన్ కు అరుదైన గౌరవం దక్కిందన్నారు. ఆయన అడుగు జాడల్లో ప్రభుత్వ ఉద్యోగులు నడవాలని సూచించారు. పద్మభూషణ్ అవార్డును ప్రభుత్వం ప్రకటించినప్పటికీ సున్నితంగా తిరస్కరించి పేదల పక్షపాతి నంటూ తన ఔనత్యాన్ని ఆయన చాటుకున్నారని వివరించారు. పేద ప్రజలకు పనిచేయడం కొరకు పునరంకితం కావాలని ఆయన సూచించారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వక్తృత్వ పోటీలలో విజేతలైన ప్రీతిశ్రీ, కావ్యలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వరదల సమయంలో విశేషంగా సేవలందించిన కలెక్టర్ మురళి, జేసీ ప్రఖర్ జైన్ లను సంస్థ ప్రతినిధులు సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఆర్డీవో పి గ్లోరియా, ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, జిల్లా అధికారులు, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల సంస్థ కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆగిన మెడికల్ కాలేజ్ నిర్మాణంపై దృష్టి సారించండి: బాపట్ల ఎంపీ తెన్నేటి

బాపట్ల, మేజర్‌న్యూస్: వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏం టి కృష్ణ బాబు ని బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ వెలగపూడి లో కలిసి బాపట్ల మెడికల్ కాలేజీ నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు, అదే విధంగా గత ప్రభుత్వం నిర్మాణం మధ్యలోనే ఆపేసిన విషయాన్ని ప్రస్తావించి, మెడికల్ కాలేజీ నిర్మాణం తొందరగా పూర్తి చేసి బాపట్ల జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వినతిపత్రం అందజేశారు.

## తిరుమల బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: తిరుమల-తిరుపతి లో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు,నియోజకవర్గ పార్టీ ముఖ్యనాయకులు సోమవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం సుప్రభాత సేవలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఆయనతో పాటు జనసేన సమన్వయకర్త వూసా రాజేష్,టిడిపి నాయకులు కొల్లూరు శ్రీధర్,నియోజకవర్గ పార్టీ ముఖ్యనాయకులున్నారు.



## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన పాములపాటి



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: ఉపముఖ్యమంత్రి పంచాయతీ రాజ్, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌ను సివియన్ గ్రూప్ సంస్థల చైర్మన్ పాములపాటి వెంకట శేషయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం మంగళగిరిలోని పివియస్ ల్యాండ్ మార్కు లోని అరణ్య భవన్‌ను పవన్ కళ్యాణ్‌ను సందర్శించిన సందర్భంగా వెంకట శేషయ్య కలసి పూలమొక్కను అందచేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

# నేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అధిక వర్షాల కారణంగా మగ్గాల గుంటల్లో నీరు చేరి ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం(ఏఐటియుసి)రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం(సిఐటియు)బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా మగ్గాల గుంటలోకి వర్షపు వర్షపు నీరు చేరి ఉపాధిని కోల్పోయిన చేనేత కార్మికులకు మంగళగిరి తరహాలో ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులను అందించి ఆదుకోవాలని కోరుతూ చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భట్టిప్రోలు మండల తాసిల్దార్ కు చేనేత కార్మికులు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా బాలాజీ సత్యనారాయణ లు మాట్లాడుతూ అధిక వర్షాలకు మగ్గాల గుంటలో నీరు ప్రవేశించడంతో కార్మికులు 20 రోజులకు పైగా పనులు లేక,రోజు గడవక అనేక కష్టాలను ఎదురుకోవడంతోపాటు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.బాపట్ల జిల్లాను ముంపు జిల్లాగా ప్రకటించిన ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే చేనేత కార్మికులకు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని బాలాజీ, సత్యనారాయణలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘాల నాయకులు దీపాల సత్యనారాయణ,బట్టు నాగమల్లేశ్వరరావు,కొడాలి రామకోటేశ్వరరావు,దీపాల సాంబశి వరావు,జె.నాగ భూషణం,కె. చలపతిరావు,ఆకురాతి శ్రీనివాసరావు,లక్ష్మీ కాంతారావు,రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతుల వారికి ఉపయోగపడే బ్యాంక్ విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్

బాపట్ల, మేజర్‌న్యూస్: సహకార వ్యవస్థ పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలనే లక్ష్యంతో ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు ను స్థాపించడం జరిగిందని సహకార వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే బ్యాంకు మాజీ చైర్మన్ మనం ఆంజనేయులు స్పష్టం చేశారు. సోమవారం బాపట్ల పట్టణంలో 54వ బ్రాంచి ప్రారంభోత్సవం సందర్భంగా సూర్యకలి ఫంక్షన్ ప్లాజా నందు ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఈ సభకు ది విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ చలసాని రాఘవేంద్రావు అధ్యక్షత వహించారు. సమాజంలో మార్పు రావాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. 2025 మార్చి నాటికి తమ బ్యాంక్ 8,000 కోట్ల లక్ష్యంగా డిపాజిట్లు సేకరణ ఉంటుందన్నారు. తమ బ్యాంకు లక్ష్యం పరస్పర సహకారం అన్నారు. ప్రభుత్వాల నుండి సహాయ సహకారాలు అడిగితే కోపరేటివ్ చచ్చిపోతుందని స్పష్టం చేశారు.సాకార వ్యవస్థలను చంపేయాలని చూసిన ప్రభుత్వాలు ఉన్నాయ న్నారు. ప్రభుత్వాల సహాయ సహకారాలు ఉంటే వారి అభిప్రాయాలను నొప్పించాలని చూస్తుందన్నారు. పాలకవర్గాల అసమర్థ వల్లే ఎక్కువ బ్యాంకులు మునిగిపోతున్నాయని చెప్పారు. పాలకవర్గం ఉద్యోగులు సభ్యులు కలిసి ఉంటేనే సహకార వ్యవస్థ బలోపేతంగా ఉంటుందన్నారు. ప్రభుత్వాలు చట్టాలు తయారు చేసే సమయంలో పాలకవర్గాలతో సంప్రదించి నూతన ఆలోచనలకు మార్గం సుగమం చేస్తే బాగుంటుందన్నారు. బాపట్ల బ్రాంచ్ ను రక్షించుకునే బాధ్యత స్థానిక డిపోజిట్లుడారుల్దేనన్నారు. ప్రతి సంవత్సరం జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలని స్పష్టం చేశారు. బాపట్ల బ్రాంచ్‌లో డిపాజిట్లు వచ్చిన రాకపోయినా 100 కోట్ల రూపాయల రుణాలు ఇవ్వడం ఖాయమన్నారు.అత్యధిక కుటుంబాలకు రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగా నిలబెడితే బ్యాంకుకు సార్థకత వస్తుందన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలు వారి జీవన స్థితిగతులు మెరుగుపరచాలని ఆయన ఆశించారు.ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ కోఆపరేటివ్ బ్యాంకులు ప్రజల విశ్వాసం మీద కొనసాగుతూ ఉన్నాయాన్నారు. దక్షిణ భారతదేశంలోనే మన బ్యాంక్ అతిపెద్ద బ్యాంక్ గా రూపాంతరం చెందిందని కొనిఆడారు. ఈ ఏడది 12 లక్షల మందికి 39 కోట్ల రూపాయలు డివిడెండ్ ఇచ్చామన్నారు. మెడికల్ పాలసీ ద్వారా ఒక్కొక్కరికి 50,000 చెల్లిస్తామన్నారు. బ్యాంకు సభ్యులైన 478 పిల్లలకు 30 లక్షల రూపాయలకు పైగా అవార్డు అందించామన్నారు. దేశంలోనే ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ 3వ స్థానంలో ఉందన్నారు. బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ప్రఖర్ జైన్ గారు బ్రాంచ్ ను ప్రారంబించారు. వాణి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, ఫెడరేషన్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ టి ఏ ఎఫ్ సి యు బి సభ్యులు యం. వెంకటరత్నం, సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ, హైదరాబాద్ ఛైర్మన్ పి.ఆర్.వి .పి.ఎస్. రంగ రాజు, జనరల్ మేనేజర్ (రిటైర్డ్) ఆర్.బి.ఐ. బొడ్డుపల్లి దుర్గాప్రసాద రావు, జిల్లా సహకార అధికారి (డి.సి.ఓ.), బాపట్ల సి.హెచ్. శ్యామ్సన్,గుంటూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ బి. శ్రీనివాసరావు, ఏలూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, గుంటూరు ఛైర్మన్ ఏలూరు గురవయ్య, గుంటూరు మహిళా అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్ పర్సన్ వాణి సుజాత, బాపట్ల కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఛైర్మన్ గర్నెపూడి వెంకటేశ్వరరావు, రేపల్లె కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, రెపల్లె పాలకవర్గం ఛైర్మన్ గోగినేని సుబ్బారావు, వైస్ చైర్మన్ ఎం.రాఘవరావు డైరెక్టర్లు అప్పారి జోసెఫ్ స్టాలిన్, నామన కామరాజు, గుళ్లపల్లి జనార్ధనరావు, చెరువు ఆది నారాయణ శాస్త్రి, పొట్లూరి వెంకటరమణ, కంద ప్రసాదరావు, జె.వి.సత్యనారాయణమూర్తి, చిన్నం కోటేశ్వరావు, పాల్యం నారాయణ స్వామి, ఆచల్ల రామ కృష్ణ రావు, బ్యాంక్ డిప్యూటీ సి.ఈ.ఓ. వి.వి.బి. వరలక్ష్మి, బ్రాంచ్ మేనేజర్ ఎ.అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి డీలర్లు లక్ష విరాళం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి రూరల్ డీలర్లు ఒక లక్ష రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి సోమవారం అందచేశారు. ముచ్చుమరి చెంచెరెడ్డి రూ.15వేలు, ముచ్చుమరి భాస్కర్ రెడ్డి రూ.15వేలు, గంగవరపు మల్లిఖార్జున రెడ్డి (డీలర్) రూ.10వేలు, ఈర్ల కిషోర్ బాబు రూ.10వేలు, బత్తుల సుబ్బయ్య(డీలర్) రూ.10వేలు, తాళ్ల శ్రీను(డీలర్) రూ.10వేలు, కె.ఓబులరెడ్డి(డీలర్) రూ.10వేలు, అన్నంగి రాఘవ రూ.10వేలు, పొలక వెంకట రామిరెడ్డి(డీలర్) రూ.10వేలు ఎమ్మెల్యేకు అందచేశారు. పేదలకు వైద్యం అందించే ప్రభుత్వాసుపత్రి అభివృద్ధిలో భాగస్వాములై విరాళం అందచేసిన టిడిపి నాయకులు, డీలర్లను ఎమ్మెల్యే డా.ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు.

## ఆకుపాటిని అభినందించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన టిడిపి యువనాయకులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపిటిసి సభ్యులు ఆకుపాటి వెంకటేష్‌ను కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు. ఇటీవల ఒంగోలులో జరిగిన ఎంపిటిసిల సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా సోమవారం టిడిపి కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లుతో కలసి ఆకుపాటి వెంకటేష్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటే శ్వర్లు, పువ్వాడి వెంకటేశ్వర్లు(బిల్లర్), పందిటి హరీష్, గౌస్ బాషా, ఉప్పలపాటి హరిబాబు, షేక్ ఖాజా రహంతుల్లా, సాంబయ్య, మొబీనా మౌలాలి, దేవరపు మాల్యాద్రి పాల్గొన్నారు.

## పోస్టర్ విభాగంలో బహుమతి పొందటం శుభ పరిణామం



ఒంగోలు, మేజర్‌న్యూస్: అక్టోబర్ 4,5 తేదీల్లో విశాఖపట్నంలో గీతం మెడికల్ కళాశాలలో ఇండియన్ మెడికల్ కళాశాలలో ఇండియన్ మెడికల్ ఫార్మకాలజిస్టుల అసోసియేషన్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఫార్మకాలజిస్టుల సొసైటీ నిర్వహించిన 6వ జాతీయ సదస్సు ఆప్కాన్-నేషన్ కాన్ఫరెన్స్‌లో రొటీన్ మెడిసిన్ స్ట్రైక్స్ - ఒక కేసు ఆఫ్ బాబూన్ సిండ్రోమ్ అనే పోస్టర్‌ను ప్రదర్శించినందుకు ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన రెండవ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్ లోకేష్ కుమార్, ఎన్‌కె మూడువ బహుమతిని పొందారని కళాశాల ప్రిన్సిపల్ డా. ఏడుకొండలురావు తెలిపారు. ఈ జాతీయ స్థాయిలో పాల్గొన్న ఈ విభాగంలో ఒంగోలు కళాశాలకు చెందిన పిజి విద్యార్థి పోస్టర్ విభాగంలో బహుమతి పొందటం శుభ పరిణామం అన్నారు. ప్రిన్సిపల్ ఛాంబర్‌లో విద్యార్థిని, ఆ విభాగపు ప్రొఫెసర్స్, సిబ్బందిని ఆయన అభినందించారు. వరుసగా వివిధ సెమినర్స్, వర్క్ షాప్స్‌లో విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారని ఆయన తెలిపారు.

# హీరో బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎఆర్‌కె హీరో షోరూంను కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, పట్టణ ఒకటవ ప్రాదేశిక మాజీ ఎంపిటిసి సభ్యులు ఇర్రి కోటిరెడ్డి, కంభాలదిన్నె యూ నిట్ ఇన్‌చార్జి గోళ్ల వీరబాబు నూతనంగా ఏర్పాటు చేసిన ఏఆర్‌కె హీరో బైక్ షోరూంను సోమవారం ప్రార ంభించిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, పువ్వాడి వెంకటేశ్వర్లు(బిల్లర్), ఎస్సై టి.సురే ష్, సయ్యద్ అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి, గోళ్ల వీరబా బు, షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌కు అధికారులు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పి జి ఆర్ ఎస్ లో గడువు తీరిన అర్జీలు అపరిష్కృతంగా ఉండరాదని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కు అధికారులు అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు పీజీఆర్ఎస్ డ్యాష్ బోర్డు ను పరిశీలించాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. నమోదైన అర్జీలను పునరావృతం గాకుండా చూడాలని ఆయన సూచించారు. అర్జీలు పునరావృతమైతే అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని భావించాల్సి ఉంటుందన్నారు. గడువు తీరిన అర్జీలు చీరాల ఆర్డీవో పరిధిలో నాలుగు ఉండడంపై ఆరా తీశారు. 21 రెవిన్యూ దరఖాస్తులు గడువు తీరినప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదన్నారు. స్వర్ణాంధ్ర-2047 కు సంబంధించిన విజన్ బాపట్ల, నూతన ఆవిష్కరణ, ప్రణాళిక రూపొందించడం కొరకు మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా అధికారులతో మంత్రులు, ప్రజా ప్రతినిధులు సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే అవగాహన కార్యక్రమం, సదస్సుకు అధికారులు ఒక గంట ముందుగా హాజరు కావాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతుల నుంచి నీటి తీరువా పన్నులు వసూలు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. రెవెన్యూ అంశాలపై నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## సిద్ధవరం పరిసర ప్రాంతంలో 'భీమ్ భూమికి జై' సినిమా చిత్రీకరణ



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: కొనకనమిట్ల మండలం సిద్ధవరం కొండ ప్రాంతంలో భీమ్ భూమికి జై సినిమా షూటింగ్ మూడు రోజుల నుంచి జరుగుతోంది. ఈ సినిమా చిత్రీకరణ ఎం ఆర్ క్రియేషన్స్ ద్వారా నిర్వహిస్తున్నారు. సందీప్ కంజర్ల దర్శకత్వంలో ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలను షూట్ చేస్తున్నారు . దొరల పెత్తనం, బలహీన వర్గాల జీవనంపై చిత్రీకరణ జరుగుతుంది.ఈ సినిమాలో కథానాయకుడిగా కిరణ్, కథానాయకి గా శుభ శ్రీ, ప్రత్యేక పాత్రలో జబర్దస్తీ నటులు జీవన్ కుమార్, టీవీ అండ్ మూవీ ఆర్టిస్టులు చెల్లె స్వప్నలు నటిస్తున్నట్లు దర్శకుడు కంజర్ల సందీప్ తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు ఈ సినిమాకు సంబంధించి సన్నివేశాలను చిత్రీకరించడం జరుగుతుందన్నారు. ఈ సినిమాలో నటించేందుకు స్థానికులు కూడా అవకాశం కల్పించారు. అటవీ ప్రాంతాల్లో పేద లు నివసించే తాటాకులతో గుడిసెల ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. సినిమా షూటింగ్ చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వెళ్తున్నారు.

## నారాయణ స్వామి దేవస్థానం ఆదాయం రూ.1,48,520లు



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.1,48,520లు వచ్చినట్లు దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజా టిక్కెట్లు ద్వారా రూ.77560లు, లడ్డు ప్రసాదాలు అమ్మకం ద్వారా రూ.25480లు, శాశ్వత అన్నదాన పథకానికి రూ.48060లు వచ్చినట్లు శాశ్వత అన్నదాన పథకానికి ప్రకాశం జిల్లా పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గడ్డం రాజేంద్ర సత్యవతి రూ.10016లు హనుమంతునిపాడు మండలం నందనవనం వాస్తవ్యులు సూరిశెట్టి నారాయణ స్వామి, వరలక్ష్మి దంపతులు రూ.10116లు దేవస్థానం వ్యవస్థాపక ఛైర్మన్ కె.చిన ఆదినారాయణ సమక్షంలో ఇచ్చినట్లు ఇఓ జి.నరసింహబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు: ఎస్సై కె.మాధవరావు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం క్రాస్ రోడ్డు వద్ద వాహన దారులకు ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కనిగిరి నుండి వేములపాడు వరకు రోడ్డు మార్జిన్లు సరిగా లేకపోవడం వలన వాహనాలు స్పీడ్ తగ్గించి వెళ్లవలెనని తెలియచేశారు. వాహనాలకు సరైన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులు ప్రయాణికులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వరదల్లో నష్టపోయిన డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేయాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం లోని రైతు సంఘం,కౌలు రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)ఆధ్వర్యంలోకృష్ణానది వరదల వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని కోరుతూ తహసీల్దారు కార్యాలయం వద్ద సోమవారం సామూహిక రాయబార కార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిఐటియు భట్టిప్రోలు మండల కార్యదర్శి జి సుధాకర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ కృష్ణా వరదల కారణంగా మండలంలోని మహిళలు,రైతులు,వ్యవసాయ కూలీలు బాగా ఇబ్బందులు పడ్డారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కృష్ణ నది వరదల వల్ల రాబోయే మూడు నెలలు పాటు పనులు లేనందున రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలను ఆదుకోవడం కోసం రుణమాఫీ చేయాలని,అలాగే మహిళలు దాచుకున్న పొదుపు డబ్బులను వెంటనే గ్రూపులకు ఇప్పించాలని,బ్యాంక్ అధికారులు కానీ,డ్వాక్రా అధికారులు గానీ లోన్లు కట్టాలని ఒత్తిడి చేస్తే ప్రభుత్వ కార్యాలయాలు దిగ్బంధిస్తామని హెచ్చరించారు. దేశంలోని పెద్దపెద్ద వాళ్లకు సబ్సిడీలు ఇస్తున్నారు తప్ప విపత్తులలో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేము లపల్లి వెంకట రామయ్య,చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు గోళ్ల నాగరాజు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు .పి. మనోజ్ కుమార్, మరియు దీపాల సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు అలాగే పెసర్లంక, పెద్దలంక,చింతమోటు,వో లేరు,పల్లెపాలెం నుండి వందలాదిమంది డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన కలెక్టర్ మురళి



బాపట్ల మేజర్ న్యూస్: ఒక భారతీయ వీర సేవకుడు, సామాజిక కార్యకర్త మరియు త్రిపుర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భారతదేశంలో బందిత కార్మికుల ను రద్దు చేసిన 1976 నాటి బౌండెడ్ లేబర్ నిర్మూలన చట్టం అమలుకు కృషి చేసిన ఎస్ ఆర్ శంకరన్ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన యొక్క సేవను స్మరించుటకు బెటర్ బాపట్ల వారు డా.ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన, సాంకేతిక కళాశాల యందు నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి పొందిన ఎమ్. ప్రీతిశ్రీ, ద్వితీయ బహుమతి పొందిన టి.కావ్య విద్యార్థినులకు మన బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళిని చే బహుమతి పొందిన విద్యార్థులను వారి కాలేజీ అసోసియేట్ డీన్ డా. ఎం సర్దార్ బేగ్, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## అనుమతులు లేని కట్టడాలను ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వం



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల నియోజకవర్గ అధికార పార్టీ కూటమి నాయకులు గత జూన్ నెల 26వ తారీఖున కొత్తగా నిర్మించిన బాపట్ల జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయాన్ని సందర్శించి బాపట్ల జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయము ఎటువంటి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా కట్టారని ఈ కట్టడం అనధికార కట్టడం అని నాడు ప్రకటించారు. కూటమి ప్రభుత్వంలో ఎటువంటి అనాధికారిక కట్టడాలకు తావుండదని కూటమి నాయకులు తెలిపారు. కానీ దానికి భిన్నంగా బాపట్ల ఎన్జీవోస్ అసోసియేషన్ వారు ఎటువంటి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా ఒక పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మిస్తున్నారు.నేను సమాచార హక్కు చట్టం ద్వారా బాపట్ల ఎన్జీవోస్ అసోసియేషన్ వారు కడుతున్న పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ కు బాపట్ల మున్సిపల్ టౌన్ ప్లాన్ అనుమతులు ఉన్నాయా అని అధికారులను వివరాలు అడుగగా ఆ షాపింగ్ కాంప్లెక్స్ కట్టడానికి ఎటువంటి అనుమతులు లేవని సమాధానం ఇచ్చారు అని తెలియజేశారు వైయస్సార్ సిపి బాపట్ల పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు జోగి రాజా.

## శ్రీగాయత్రి దేవి గా వాసవి అమ్మవారు



భట్టిప్రోలు, మేజర్న్యూస్: దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 5వ రోజైన సోమవారం శ్రీవాసవి మాత అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు సాక్షాత్కరించింది. అమ్మవారికి పూజలను శిరం శ్రీనివాస్-మాధురి దేవి,తమ్మన రమేష్ బాబు-మాధవి,మానేపల్లి వేణుగోపాల కృష్ణమూర్తి-మౌనిక, నంబూరు వెంకట కృష్ణమూర్తి-లక్ష్మీ శ్యామల,చిట్టా సాంబశివరావు- సావిత్రి,పాలకుర్తి మురళీకృష్ణుడు- అనంతలక్ష్మి,నల్లమల్లి వెంకట సుబ్బారావు-పద్మజ,కొల్లిపర రాజారావు-విజయ దంపతులతో పాటు పాలకుర్తి హ్యాండ్లూమ్స్ యాజమాన్యం పూజలు నిర్వహి ంచారు.దేవస్థాన ప్రధాన అర్చకులు వల్లూరి చరణ్ సాయి శర్మ భక్తులచే పూజలు జరి పించారు. రాత్రి 7 గంటల కు దేవస్థాన మహిళా కమిటీ సభ్యులైన పాలకుర్తి నిర్మల, మానేపల్లి శశికళ,తూను గుంట్ల ఆల్వార్ హారిక, మానే పల్లి వెంకట హృదయ ధనలక్ష్మిల ఆధ్వర్యంలో 9 మంది చిన్నారులకు కుమారి పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూ నుగుంట్ల సాయిబాబా,గౌరవ అధ్యక్షులు మానేపల్లి చిన బుచ్చ య్య,కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర, కోశా ధికారి మాజేటి వెంకటేశ్వరరావు,కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# మైనర్ బాలిక కుటుంబంపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి



రేపల్లే, మేజర్న్యూస్: ప్రేమ పేరుతో మైనర్ బాలిక కుటుంబంపై దాడి చేసిన వారిని 24గంటల్లో అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ ద్వారా విచారించి బెయిల్ మీద బయటకు రాకముందే శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్రకార్యదర్శి డి.రమాదేవి డిమాండ్ చేశారు. సోమవారం ప్రేమోన్మాది చేతిలో గాయపడిన మస్తాన్ వలి కుటుంబాన్ని ప్రభుత్వ వైద్యశాలలో పరామర్శించారు. అనంతరం ప్రభుత్వ హాస్పటల్ దగ్గర ధర్నా నిర్వహించారు. అనంతరం డి.రమాదేవి మాట్లాడుతూ గంజాయి మత్తులో రాష్ట్రంలో చెడు వ్యసనాలకు బానిసలైనవారు ప్రేమ పేరుతో విచక్షణారహితంగా దాడులు చేయటం నిత్యం జరుగుతుందని,త్వరితగతిన దోషులకి శిక్షలు పడకపోవడం వల్లే ఇలాంటి దాడులు పెరుగుతున్నాయని,రాష్ట్రంలో గత ప్రభుత్వం విఫలమైనది అని విమర్శిస్తున్నా నూతన కూటమి ప్రభుత్వం ఈ దాడులుని ఆరికట్టడం కోసం పూనుకోవాలని అన్నారు. ఈ ప్రభుత్వంలో కూడా మహిళల మీద దాడులు జరుగుతునా గత ప్రభుత్వంలో లాగే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తున్నట్లు ఉన్నది, కనగాల మైనర్ బాలిక దాడి ముద్దాయిలను 24గంటల్లో అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ ద్వారా విచారణ చేసి శిక్షలు వేస్తేనే ఈ ప్రభుత్వం మీద మహిళలకు విశ్వాసం ఉంటుందని అన్నారు. ధర్నా సందర్భంగా ఫోన్ ద్వారా ఇన్చార్జి డిఎస్పి రామాంజనేయులు తో ఇతర పోలీసు అధికారులతో దోషులను కఠినంగా శిక్షించాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి చిక్కాల మణి లాల్ నాయకులు వి వెంకట్రామయ్య ,యడ్లపల్లి కిషోర్, కె.రమేష్,కె.ఆశీర్వాదం,కేవీ. లక్ష్మణరావు,జే.ధర్మరాజు,జి.దానియేలు ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వై.నవీన్ బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత భూముల జాబితా తొలగింపు వివరాలు ఇవ్వండి



బాపట్ల, మేజర్న్యూస్: నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల వివరాలు పక్కాగా ఇవ్వాలని సిసిఎల్ఏ జాయింట్ సెక్రటరీ జయలక్ష్మి ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని నుంచి ఆమె వీక్షణ సమావేశం సోమవారం నిర్వహించారు.జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు.నిషేధిత భూముల జాబితా నుంచి చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ జరిగినవి చట్టాన్ని ఉల్లంఘించిన వాటి వివరాలు స్పష్టంగా పంపాలని సీసీఎల్ఏ జాయింట్ సెక్రెటరీ తెలిపారు. ఇప్పటికే ఇచ్చిన వివరాలను పునఃపరిశీలించాలని ఆమె సూచించారు. రిజిస్ట్రేషన్ జరిగిన భూముల వివరాలను నివేదికలో పొందుపరచాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాల నివారణకు కృషి చేయాలి: డీఎంహెచ్వో




బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం నందు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ ఆధ్వర్యంలో శిశు మరణాల మీద సమావేశం నిర్వహించడం జరిగింది. డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ శిశు మరణాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాల్లో పు తప్పక నమోదు చేయాలని హైరిస్కు గర్భవతులను గుర్తించి వారు మొదటి నుంచే మంచి పోషక ఆహారాన్ని తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని అలానే అంగన్వాడి సెంటర్లలో గర్భవతులు అందించు పోషకాహార వలన కలుగు లాభాలను తెలియజేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని, కాన్పు అయిన తరువాత బిడ్డ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రతి గర్భవతికి మొదటి నుండే, అవగాహన కల్పించాలని అలాగే పుట్టిన బిడ్డకు వేయవలసిన వ్యాధి నిరోధక టీకాల గురించి వారికి అవగాహన కల్పించాలని ఏ ఎన్.ఎం లను, ఆశా వర్కర్స్ లను ఆదేశించడం జరిగింది. డిసిహెచ్ఎస్ డాక్టర్ శేషు కుమార్, డిపి ఎం ఓ రోహిణి రత్నశ్రీ ,డాక్టర్ భూషణ్,పీ హెచ్ సి వైద్యాధికారులు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్న్యూస్: పండుగలవేళ నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల కారణంగా పేద, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తున్నా యని, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి ఆందోళన వ్యక్తం జేశారు.సోమవారం వేమూరులో విలేకరులతో మాట్లాడుతూ పప్పు, వంట నూనెల ధరలు 22 శాతం పెరిగాయని ఉల్లి,టమోటా సెంచరీకి చేరువలో ఉండగా,ఇక పప్పు,వంట నూనెల ధరలు కేజీ కి రూ 40 ల వరకు పెరిగిందని దానికి తోడు కూరగాయ ధరలు కూడా ఆకాశాన్ని అంటడంతో సామాన్యుడు ఏమి కొనేటట్లు లేవని, ఏమి తినేటట్లు లేవ ని గోపి ఆందో ళన వ్యక్తం జేశారు. ప్రజలలో ఆందోళన వ్యక్తమవుతున్న దన్నారు.ఎన్డీయే పాలనలో సామాన్య, మధ్యతరగతి ప్రజల పరిస్థితి దుర్భరంగా తయారైందని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితులను చక్కబెట్టి నిత్యవసర సరుకుల ధరలను అ దుపు చేయాల్సిన ప్రభు త్వం పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న దన్నారు.ధరల పెరుగుదలను పసిగట్టి నిత్యవసర వస్తువులను, వ్యాపా రులు బ్లాక్ చేసి కృత్రిమ కొరత సృష్టించి ధరలు మరింత పెంచే అవకాశం ఉందన్నారు.

# ఉమ్మడి కూటమితోనే పేదలకు లబ్ది



కర్లపాలెం, మేజర్న్యూస్: ఉమ్మడి కూటమి ప్రభుత్వంతోనే పేదలకు లబ్ది చేకూరుతుందని జనసేన పార్టీ నాయకులు మాడసాని బాలాజీ అన్నారు.కర్లపాలెం మండలం దమ్మన్న వారిపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు చిత్ర పటాలకు మహిళలతో కలసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ 2014-19 మధ్యకాలంలో నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పేదలకు గృహాలు నిర్మించుటకు దమ్మన్నవారిపాలెం గ్రామానికి అప్పటి టీడీపీ ప్రభుత్వం 75 నివాస గృహాలు మంజూరు చేయటం జరిగిందని ఉమ్మడి కూటమి నాయకులు మడసాని బాలాజీ అన్నారు. వీటిలో 50 ఇళ్లకు నిధులు పూర్తిగాను, మరో 25 గృహాలకు కొంతమేర నిధులు విడుదలవడం జరిగిందన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారిని గుర్తించి మిగతా డబ్బులు ఇవ్వవలసిన బాధ్యత ఏ ప్రభుత్వానికి అయినా ఉంటుందని కానీ వైసిపి ప్రభుత్వం ప్రజలను గాలికి వదిలేసిందన్నారు.మరల కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏదైతే లబ్ధిదారులు ఉన్నారో వారికి న్యాయం చేస్తూ వారు కట్టుకున్న ఇళ్లకు డబ్బులు తిరిగి ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎక్సైజ్ సీఐ గీతిక ను సన్మానించిన తిరువీధుల



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణంలోని సెబ్ కార్యాలయంలో ఎక్సైజ్ సి.ఐగా బాధ్యతలు స్వీకరించిన పాలపర్తి గీతిక ను మర్యాద పూర్వకంగా కలసి శాలువా పుష్ప గుచ్ఛంతో సన్మానించారు యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ తిరువీధుల శంకర్ ప్రసాద్, శీలం మల్లికార్జున రెడ్డి, పోతురాజు.

## సి.డి.పి.ఓ.గా సుచిత్ర బాధ్యతలు స్వీకరణ



రేపల్లే, మేజర్న్యూస్: రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ.గా ఎం.సుచిత్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ ను కలసి పుష్ప గుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా సి.డి.పి.ఓ. మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వా డీ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఛందోలు కార్యదర్శిగా సుజాత



పిట్టలవానిపాలెం, మేజర్న్యూస్: మండల పరిధిలోని ఛందోలు పంచాయితీ కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుజాత ను ఘనంగా సన్మానించిన టీడీపీ నాయకులు నిజాం, మీరా. గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలు కొంత మేర అభివృద్ధి చేయాలి అని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె సానుకూలంగా స్పందించి గ్రామ అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## వేమూరు ఎంపీడీవోగా శివన్నారాయణ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బి శివన్నారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.సాధారణ బదిలీల్లో భాగంగా తుళ్లూరు మండలంలో ఎంపీడీ వోగా పనిచేస్తున్న శివన్నారాయణ వేమూరుకు బదిలీపై వచ్చారు.ఈమేరకు సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో శివన్నారాయణకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# గాజాపై ఇజ్రాయెల్ దమనకాండను ఆపాలి

**అమెరికా, భారత్ ద్వంద్వ వైఖరి విడనాడాలి**

**ధర్నాలో వామపక్ష నేతల పిలుపు**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : యుద్ధంతో నష్టాలే తప్ప ఎటువంటి ఉపయోగం ఉండదని, శాంతి మార్గంలో ప్రపంచం ఆనందంగా వర్ధిల్లుతుందని వామపక్ష పార్టీల నాయకులు హితవు పలికారు. గాజాపై ఇజ్రాయెల్ దాడులను ఆపివేయాలని కోరుతూ ఒంగోలు కలెక్టరేట్ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పాలస్తీనా సంఘీభావ దినం పాటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించి ఏడాది నిండుతుందన్నారు. అమెరికా ప్రోద్బలంతోనే ఇజ్రాయెల్ ఈ దాడులకు పాల్పడుతుందన్నారు ఈ దాడులలో దాదాపు 50 వేల మందికి పైగా సామాన్య ప్రజలు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు మృతి చెందారన్నారు. గాజాపై దాడులను ఇజ్రాయెల్ వెంటనే ఆపాలని ఐక్యరాజ్య సమితి చెప్పినా పెడ చెవినపెడుతుందన్నారు. ఈ విషయంలో అమెరికా ద్వంద్వ వైఖరి అవలంబిస్తుందన్నారు. గతంలో అలీన ఉద్యమానికి భారతదేశం నాయకత్వం వహించిందన్నారు. నేడు మోడీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా అయుధాలు, డ్రోన్లు సరఫరా చేయటం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. యుద్ధం అనేక అనర్ధాలకు దారి తీస్తుందని మేధావులు చెబుతున్నా పట్టించుకునే నాధుడు లేడన్నారు. ఈపాటికే యుద్ధంలో నివాస ప్రాంతాలు విద్యాలయాలు ధ్వంసమయ్యాయన్నారు. సామ్రాజ్యవాద కాంక్షతో అమెరికా ప్రేరేపిత యుద్ధానికి నేడు ఇజ్రాయెల్ పాల్పడుతుందన్నారు. పశ్చిమాసియా దేశాల ప్రజలు నేడు భయానక పరిస్థితులలో జీవనం సాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇజ్రాయెల్ వారి యుద్ధాన్ని ఆపాలని, దేశ ప్రజలు పాలస్తీనాకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయెల్ దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి విడనాడి పాలస్తీనా ప్రజలకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, ఎస్‌కె మాబు, చీకటి శ్రీనివాసరావు, కాలం సుబ్బారావు, నగర కార్యదర్శి జి.రమేష్, బి.రఘురామ్, కంకణాల రమాదేవి, సిపిఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు కె.వీరారెడ్డి, ఆర్.రామకృష్ణ, ఎం.విజయ, కొత్తకోట వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి ప్రకాశరావు, శ్రీరామ శ్రీనివాసరావు, వామపక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి: సీఐ



పొదిలి, మేజర్‌న్యూస్: సైబర్ నేరాలు, నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పొదిలి సీఐ వెంకటేశ్వర్లు కోరారు. అనుమానిత వ్యక్తుల ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరస్థులు ఫోన్ కాల్ ద్వారా నగదు దోచుకుంటున్నారని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పొదిలి సర్కిల్ ప్రజలకు తెలియజేసారు. పలు ప్రభుత్వ శాఖల నుండి మాట్లాడుతున్నామంటూ బెదిరింపులకు పాల్పడితే ఎటువంటి భయాందో ళన చెందవద్దని,ఎవరైనా సైబర్ ఫోన్ కాల్స్ ద్వారా ఇబ్బంది పెడితే తమను సంప్రదించాలన్నారు. ఎవరి మీదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో ఎస్సై వేమన ఉన్నారు.

## వరద బాధితులకు 80వేలు చెక్కు అందించిన కుర్రవాని పాలెం మహిళా సంఘాలు



అద్దంకి మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం కొరిశపాడు మండలం కుర్రావానిపాలెం గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళా సంఘాలు రూ.80,000/- విలువ గల నగదు చెక్కును సోమవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నేత నాదెండ్ల కోటేశ్వరరావు తోపాటు డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## టెండర్లు త్వరగా ఆన్లైన్ చేసుకోవాలి



పొదిలి,మేజర్ న్యూస్ : టెండర్లు ఆన్లైన్ త్వరగా చేసుకోవాలని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నిడెంట్ వెంకట్ కోరారు. పొదిలి ఎక్సైజ్ కార్యాలయంలో మీడియా సమా వేశంలో పాల్గొని మాట్లాడారు. మద్యం షాపుల టెండర్లకు గడువు 9వ తారీకు సాయంత్రం 5 గంటల సమయంతో ముగియనున్న ట్లు చెప్పారు.సాంకేతిక సమస్య ఏదైనా ఏర్పడితే టెండర్ దారులు ఇబ్బందులకు గురవుతారని, భారతదేశంలో ఎక్కడి నుంచి అయినా మద్యం టెండర్ ఆన్లైన్లో వేసుకోవచ్చునన్నారు. ఒక వ్యక్తి ఎన్ని ఆన్లైన్ టెండర్ అప్లికేషన్ అయిన వేసుకోవచ్చన్నారు. ఈనెల 12న దక్కించుకున్న వారు నూతన మద్యం దుకాణాలకు శ్రీకారం చుట్టునున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ అరుణకుమారి, సబ్ ఇన్స్పెక్టర్ సైమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి యాజమాన్య నిర్ణయాలు ఉపసంహరించుకోవాలి

అద్దంకి మేజర్ న్యూస్: భీమా రంగంలో పాలసీదారులకు , ఏజెంట్లకు నష్టాన్ని చేకూరుస్తూ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలు వెంటనే ఉపసంహరించుకోవాలని లియాఫీ 1964 నాయకులు డిమాండ్ చేశారు. కనీస భీమ లక్ష రూపాయలు నుండి 2 లక్షల రూపాయలు చేయడం పట్ల చిన్న చిన్న కుటుంబాలు భీమా సౌకర్యాన్ని కోల్పోవడాన్ని నిరసిస్తూ సోమవారం స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మాధవ కృష్ణకు లియాఫీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లియాఫీ అద్దంకి బ్రాంచ్ అధ్యక్షులు వల్లెం నాగేశ్వరరావు మాట్లాడుతూ భీమా రంగంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వారు తీసుకున్న నిర్ణయాల వల్ల సన్న చిన్న కారు కుటుంబాలు భీమా సౌకర్యం కోల్పోవడంతో పాటు, ఏజెంట్లకు కూడా తీవ్ర నష్టం వాటిల్లుతన్నదన్నారు. ఎల్ఐసి యాజమాన్యం వెంటనే స్పందించి వారు తీసుకున్న నిర్ణయాలు ఉపసంహరించుకోకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లియాఫీ సెంట్రల్ సెక్రెటరీ నెంబర్ చుండూరి నరసింహారావు, మురళీకృష్ణ, త్రిమూర్తులు, వీరాస్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందుల విజయం పై ముక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు బత్తుల



పొదిలి మేజర్ న్యూస్: మార్కాపురం ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి విజయం సాధించినందుకు టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ సోమవారం పొదిలమ్మ ఆలయం వద్ద 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డిని సాధారణంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేయించారు అనంతరం వెంకటేష్ యాదవ్ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల రామిరెడ్డి, మాజీ మార్కాపురం మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున, రాష్ట్ర రైతు సంఘ నాయకులు ఆవులూరి ఎలమంద, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మాజీ సర్పంచ్లు కాటూరి చిన్నబాబు, స్వర్ణ గీత, టిడిపి కన్వీనర్ ఓబుల్‌రెడ్డి నాయకులు పోల్ల నరసింహారావు, ఉమ్మడి శ్రీను, కంబాల రవి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోహినీ దేవి అలంకరణలో త్రిముఖ దుర్గాంబ



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో విజయదశమి పండుగ సందర్భంగా ఉదయం త్రిముఖ దుర్గాంబ అమ్మవారికి కాలభైరవేశ్వర స్వామి, నగరేశ్వరన్‌స్వామి వార్తకు పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని గాయత్రి దేవి అలంకరణ చేసి దేవస్థానం అర్చకులు కె.వెంకటనరసయ్య, పి.రామ్మూర్తిశర్మ, సుధాకరశర్మల ఆధ్వర్యంలో అర్చక బృందం వివిధ హోమపూజలు నిర్వహించి అనంతరం నైవేద్యం సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు ఉభయ దాతలు, పలువురు నాయకులు, భక్తులు పాల్గొని అమ్మవారు స్వామి వార్లను దర్శించుకొని పూజలు చేసి మహా నైవేద్యం సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు ఉభయదాతలు, పలువురు నాయకులు, భక్తులు పాల్గొని అమ్మవారు స్వామివార్లను దర్శించుకుని పూజలు చేసి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవిశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఇఓ వంశీకృష్ణారెడ్డి సూచనలతో అన్ని ఏర్పాట్లుచేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఉభయ దాతలు, అర్చకులు, పలువురు భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ



కొండపి, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్సై ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కొండపిలో కామేపల్లి సెంటర్‌లో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పరిమితి లోబడి వాహనాల్లో ప్రజలను ఎక్కించుకోవాలని ఆదేశించారు. అదే విధంగా మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని తెలియచేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లు వాడుకోవాలన్నారు. షాపుల ముందు వాహనాలు నిలుపువారు ఒక పద్ధతి ప్రకారం నిలపాలని అడ్డదిడ్డంగా వాహనాలు ఆపి ట్రాఫిక్ అంతరాయం కలిగించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైఎ అంకమ్మరావు, స్టేషన్ సిబ్బంది కోటేశ్వరరావు, సుధాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాఛండీ దేవి అలంకారంలో వల్లూరమ్మ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీవల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, కుంకుమార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయడం జరిగింది. దేవి శరన్నవ రాత్రుల లో భాగంగా శ్రీవల్లూరమ్మ అమ్మవారు 5వ రోజు శ్రీమహాఛండీ దేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగగిందన్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## వీర వసంతరావు చిత్రపటానికి మంత్రి గొట్టిపాటి నివాళులు



అద్దంకి మేజర్ న్యూస్: అద్దంకి పట్టణానికి చెందిన తెదేపా ఆర్యవైశ్య నేత గట్టుపల్లి రామారావు సోదరుడు గట్టుపల్లి వీర వసంతరావు ఇటీవల కాలం చేశారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం వారి నివాసానికి వెళ్లి వసంతరావు చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలు అన్నారు.

## కాశీ అన్నపూర్ణేశ్వరి దేవి అలంకారంలో ఈశ్వరి దేవి

దొనకొండ, మేజర్‌న్యూస్: ఆనంద ఆశ్రమంలో దేవిశరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. 5వ రోజు ఈశ్వరి మహాదేవి కాశీ అన్నపూర్ణేశ్వరిగా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీగోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారికి విశ్వేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు పంచామృత శివాభిషేకాలు అమ్మవారి అష్టోత్తర శతనామావళి సామూహిక కుంకుమ పూజలు నిర్వహించి ధూప దీప మహా నైవేద్యాలు చెల్లించి సామూహిక హారతులు ఇచ్చారు. వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందచేయగా ఉభయ దాతలు దొండపాడు గ్రామ వాస్తవ్యులు దండుపాటి గంగయ్య వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## కరువు మండలాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 10వతేదీ నాటికి కరువు మండలాల ప్రతిపాదనలను పంపించాల్సి ఉందని, అందుకు అనుగుణంగా జిల్లాకు సంబంధించిన కరువు మండలాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో రెవెన్యూ, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు, జలవనరులు, భూగర్భజలశాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమై జిల్లాలోని కరువు మండలాలకు సంబంధించిన ప్రతిపాదలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరువు మండలాల నిర్ధారణ కొరకు ప్రభుత్వం నిర్ధేశించిన 6 ఇండికేటర్స్ ప్రకారం కరువు మండలాలకు సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, సిపివో వెంకటేశ్వరరావు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఐసిడిఎస్ పిడి మాధురి, ఎపిఎంఐపి పిడి రమణ, పశు సంవర్ధక శాఖ జేడి డా. బేబి రాణి, గ్రౌండ్ వాటర్ డిడి విద్యా సాగర్, జిల్లా హార్టికల్చర్ అధికారి గోపి చంద్, వ్యవసాయ, ఇరిగేషన్ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

**- ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి**
**-ట్రాఫిక్ పోలీసులతో కలిసి నగరంలో పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. ఆదివారం రాత్రి నగరంలోని ట్రాఫిక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆర్‌బి, మున్సిపల్ సిబ్బందితో కలసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. కర్నూల్ రోడ్డు, సుందరయ్య భవన్ రోడ్డు, అంజయ్య రోడ్డు, మంగమూరు రోడ్డు జంక్షన్‌లలో ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉండేదన్నారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని కోరడం జరిగిందన్నారు. డాక్టర్స్, వ్యాపారస్తులకు, తోపుడు బండ్లు నడుపుకుని జీవించే వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా నేను చూసుకుంటానని వారికి హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఆర్‌బి డిపార్ట్‌మెంట్ ఎస్‌ఇ దేవానందం, ట్రాఫిక్ సిఐ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.



గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా నియమించిన సందర్భంగా సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లోని మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో పాల్గొన్న కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, పలు అంశాలపై చర్చి

- మేజర్‌న్యూస్:

## శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మ వారి దేవాలయంలో 53వ దేవి శరన్నవ రాత్రి మహోత్సవ సంద ర్భంగా ఐదవ రోజు సోమవారం విశేష పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. పూజా కార్యక్రమా లలో చాటకొండ కొండలరావు విజయ నిర్మల దంపతులు పాల్గొని అన్నపూర్ణేశ్వరి దేవి సహస్రనామ పూజ, గణపతి నవగ్రహ, వాసవి, త్రిపుర భైరవి సహిత అన్నపూర్ణేశ్వరి దేవి హోమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సాయంత్రం అమ్మవారు శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి రూపంలో అలం కరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ప్రసాద దాతలుగా భాస్కర్ సప్ల యర్స్ అధినేత గార్లపాటి శ్రీనివాసరావు శివకుమారి దంపతులు వ్యవహ రించారు. కార్యక్రమాలను పాలకమండలి చైర్మన్ ఊటుకూరు రామకోటేశ్వ రరావు, కార్య నిర్వాహక అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి హనుమంతరావు, కోశాధికారి నేరెళ్ల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోకూరిశ్రీనివాసరావు నేతృత్వంలో సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.







## అంబరాన్నంటిన తెదేపా నేత వరికుంట్ల అనిల్ సోదరి వివాహ వేడుక

**హాజరైన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, ప్రముఖులు**



పొదిలి, మేజర్‌న్యూస్: టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ సురేఖ (పండు) సోదరి వరికుంట్ల డేవిడ్, కుంచేపల్లి సర్పంచ్ కాంతమ్మ కుమార్తె నీతు కుమారి, వరుడు రవి రాజ్‌కుమార్ వివాహ మహోత్సవ వేడుక సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. సుమారు 12 ఎకరాల్లో కనువిందు చేసే ప్రత్యేక మండపంతో పాటు భోజనం చేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి ఏపీ టూరిజం ఛైర్మన్ నూకసాని బాలాజీ, మార్కాపురం, కనిగిరి, ఒంగోలు, మడకశిర, కోడూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, దామచర్ల జనార్ధన్, ఎమ్మెస్ రాజు, దస్తగిరి, వై పాలెం, దర్శి ఇన్‌ఛార్జిలు గూడూరి ఎరిక్సన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి, జనసేన నాయకులు వరికూటి నాగరాజు. రాష్ట్ర తెలుగు రైతు నాయకులు ఆవులూరి ఎలమంద, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేష్ యాదవ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి, టిడిపి నాయకులు ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మాజీ సర్పంచ్‌లు చినబాబు, స్వర్ణ గీత, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షైక్ రసూల్, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్‌బాషా, పొదిలి, కొనకనమిట్ల మండలాల టిడిపి కన్వీనర్లు మీగడ ఓబుల్‌రెడ్డి, మొరబోయిన బాబురావు, ముల్లా ఖుద్దుస్, రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ ప్రతినిది ఎస్‌ఎం భాష, జిల్లా లీగల్ సెల్ ప్రతినిధి షేక్ షబ్బీర్, గొట్లగట్టు సర్పంచ్ పెరిక సుఖదేవ్ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.